ఘనంగా ముగిసిన ఇన్నోక్వెస్ట్ 2 హ్యాకథాన్

వెంకటాపూర్ ఎయూలో జరిగిన ఇన్నోక్వెస్ట్ 2 హ్యాకథాన్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న మైక్రోసాఫ్ట్ టెక్నికల్ మేనేజర్ మీరా కన్నన్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 2,ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో మైక్రోసాఫ్ట్, రెస్కిల్ సహకారంతో 30 గంటల పాటు నిర్వహించిన ఇన్నోక్వెస్ట్ 2 హ్యాకథాన్‌ను విజయవంతంగా పూర్తిచేసినట్లు కళాశాల డీన్ విజయకుమార్ తెలిపారు. 30 గంటల కోడింగ్ మారథాన్ అయిన ఇన్నోక్వెస్ట్ 2 హ్యాకథాన్‌కు 860 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్లు ఆకర్షించగా 436 మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ హ్యాకథాన్ కార్యక్రమంలో బూట్ క్యాంప్ రాబోయే హ్యాకథాన్ కోరకు అవసరమైన నైపుణ్యాలు సాధించడం, నైపుణ్యం పెంచుకోవడం వంటివి చేపట్టారు. హ్యాకథాన్‌లో కోడింగ్ సమస్యను అధిగమించడం, సృజనాత్మకత పెంచుకోవడంపై ప్రోత్సహించినట్లు తెలిపారు. ముగింపు వేడుకలో మైక్రోసాఫ్ట్ టెక్నికల్ మేనేజర్ మీరా కన్నన్, రెస్కిల్ సీఈవో రోహిత్ సర్దానాలు పాల్గొని హ్యాకథాన్ విజేతలకు నగదు బహుమతులు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ విజయ్‌కుమార్, జి. విష్ణుమూర్తి, ఫ్యాక్టలీ కో ఆర్డినేటర్లు ఎస్. దీపిక, పి.రాజశేఖర్ రెడ్డి, ఆదిత్య కులకర్ణి, ధరణి, పి.వి. అభిషిక్‌లతో అధ్యాపకులకు, విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రను తిరగరాసే శక్తి యువతదే

జాతీయ బిసి కార్యవర్గసభ్యులు కందుకూరి రాజ్‌కుమార్

పెద్దేముల్, మార్చి 2, ప్రభాతవార్త:

యువకులు రాజకీయ పార్టీ నాయకులు పెట్టె ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని జాతీయ బీసీ కార్యవర్గసభ్యులుకందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో యువజన సంఘం అధ్యక్షలు నవీన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ యువజన కార్యవర్గ సమావేశానికి రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ యువత దుర అలవాట్లకు దూరంగా ఉండాలని,సమాజానికి యావత్తు బీసీ యువత ఆదర్శంగా నిలిచే విధంగా బీసీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశంలో హక్కుల కోసం పోరాడిచరిత్రను తిరగరాసే శక్తి యువతకు ఉందని అన్నారు. విద్యార్థుల నుంచి రాజకీయాల వరకు బీసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, బీసీ యువత ముందు కొచ్చి పోరాడాలని అన్నారు. బీసీ సమస్యలపై జాతీయ అధ్యక్షులు ఆర్,క్రిష్ణయ్య నేతృత్వంలో అనేకఉద్యమాలు చేసి విజయం సాధించామని, గ్రామంలోఉన్న యువకులు మండల అధ్యక్షులు నవీన్‌కు అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, మండల అధ్యక్షులు ఆర్,శ్రావన్, మండలమహిళా అధ్యక్షురాలు శివలీల, నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఐకమత్యంతో పోరాడితే బీసీలకు రాజ్యాధికారము సాధ్యమేనని,అందుకు గ్రామస్థాయి నుంచి విద్యార్థులు,యువకులు, పెద్దలు బీసీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజనయువ విద్యావేత్త అరుణ్‌రాజ్, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, మల్లన్న, నారాయణ, చంద్రప్ప, గోరే పటేల్, రఫీక్, రాంరెడ్డి, ఇస్మాయిల్, కుర్వ శేఖర్,కుర్వ శ్రీశైలం, తలారి గోరెప్ప, ఇర్ఫాన్, వెంకటేష్, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.

అయినాపూర్ పాలెపల్లి రోడ్డును బాగుచేయండి

దోమ.మార్చి 2 ప్రభాతవార్త. మండల పరిదిలోని అయినాపూర్,పాలెపల్లి బిటి రోడ్డు గుంతలుగా మారింది.రెండు గ్రామాల మద్య రెండున్నర కిలోమిటర్లు దూరం,రెండు గ్రామాల రోడ్డు మీదుగా మల్లేపల్లిదాదాపూర్,గుండాల్,కొత్తపల్లి,దోమ గ్రామ ప్రజలతో పాటు గండీడ్ మండల ప్రజలు దోమ,పర్గి వెళ్ళెందుకుద్విచక్రవాహనాలు,ఆటోలు,డిసిఎం వాహనాలు ప్రయాణం చేస్తారు.రెండు గ్రామాల మద్యన బిటి రోడ్డుఅద్వాన్న స్థితిలో గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు నరకయాతన పడుతూ ప్రయాణం చేస్తున్నారు.గతంలో ఉన్న బిటి రోడ్డును కొంత గుంతలు ఏర్పడడముతో మరమ్మతుల కోసం గుంతలు తవ్వి వదిలేశారు.దింతో మరింత గుంతలు ఏర్పడి ప్రయాణం జరుపడంతో వాహనాలు పాడైపోతున్నట్లు వాహన దారులు వాపోతున్నారు .గుంతలతోపాటు,రోడ్డుకు గతంలో ఉన్న పురాతన కల్వర్టు మరమ్మతులు చేయకపోవడంతోపక్కనే గోతిలు ఏర్పడ్డాయి రోడ్డుకు ఇరువైపుల చెట్లపొదలు రోడ్డుపైకి రావడంతో మలుపుల దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి.అదికారులు,ప్రజాప్రతినిదులు పరిశీలించి రోడ్డును బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మాజీ ఎంపి నర్సయ్యగౌడ్‌కు వైఎస్ఆర్ సన్మానం

ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త: భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌ను ఆదివారం బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సన్మానించారు. బూర నర్సయ్యగౌడ్ జన్మదినంసందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. నర్సయ్యగౌడ్ భవిష్యత్‌తో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సుదర్శన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, ఏనుగు సదాశివులురెడ్డి తదితరులు ఉన్నారు.

వాలీబాల్‌లో ఎదులాబాద్ జట్టుకు బహుమతి

ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:మేడ్చల్ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో ఎదులాబాద్ జట్టు ప్రథమస్థానం సాధించింది. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ఎదులాబాద్ వాలీబాల్ జట్టు క్రీడాకారులు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి మొదటి స్థానం పొందారు. వాలీబాల్ ఫైనల్‌మ్యాచ్‌లో అలియాబాద్ జట్టు ఎదులాబాద్ జట్టు తలపడగా అత్యధికపాయింట్లు సాధించి ఎదులాబాద్ జట్టు గెలుపొందింది. ఈసందర్భంగా జిల్లా క్రీడల అధికారులు, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు డైరక్టర్ సామల అమర్‌ల చేతుల మీదుగా జట్టు క్రీడాకారులకు ట్రోఫి,బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీవార్డు సభ్యులు -క్రీడాశిక్షకులు ఎర్రోళ్ల శ్రీను,బింగి యుగంధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త: కొత్త విద్యుత్‌లైన్ 33కెవి పనుల కారణంగా సోమవారం పలుచోట్ల కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం 11కెవి యంనంపేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు, అంకుశాపూర్ 11కెవి ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుంచి 11:30 గంటల వరకు, అవుషాపూర్ 11 కెవి ఫీడర్ పరిధిలో 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఘట్‌కేసర్ 11కెవి ఫీడర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఘట్‌కేసర్ పట్టణం, అంకుశాపూర్, అవుషాపూర్, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

పరిగి వైన్స్ దుకాణంలో చోరీ

పరిగిరూరల్, మార్చి2, ప్రభాతవార్త:



వైన్స్ దుకాణంలో చోరీ జరిగిన సంఘటన పరిగి పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరిగి మున్సిపల్ పరిధిలోని భవాని వైన్స్ లో శనివారం అర్ధ రాత్రి ఓ దుండగుడు చొరబడి రూ.2.30 లక్షలు నగదు, రెండు బీరు బాటిళ్ళు దొంగలించాడు. ఈ చోరీకి సంబంధించిన వీడియోలు సీసీ కెమెరాలో రికార్డు కావడంతో పోలీసులు ఆధారాలు సేకరించారు. నింధితుడు కోసం పోలీసులు తీవ్రంగా గాలిసుతన్న పోలీసులు తెలిపారు. త్వరలోనే నింధితుడిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

తెలంగాణకే ఆదర్శం శామీర్‌పేట సహకార సంఘం

రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కె.సురేంద్రమోహన్ యాడారం గ్రామంలోని ద్రాక్ష తోట పరిశీలన

.శామీర్‌పేట సొసైటీని సందర్శించి సంఘం పనితీరును తెలుసుకున్న రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కె.సురేంద్రమోహన్.పాల్గొన్న సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,తదితరులు

శామీర్‌పేట, మార్చి 2, ప్రభాతవార్త:

శామీర్‌పేట వ్యవసాయదారుల సహకార సంఘం పనితీరు బాగుందని, చేపడుతున్న కార్యక్రమాలు తెలంగాణలోనే ఆదర్శంగ నిలుస్తున్నట్లు, వీటిని రాష్ట్ర వ్యాప్తంగ అమలు చేస్తామని రాష్ట్ర సహకార శాఖ,సహకార సంఘాల కమిషనర్ కె.సురేంద్రమోహన్ పేర్కొన్నారు. శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. శామీర్‌పేట సొసైటీ నిర్వహిస్తున్న వ్యాపార లావాదేవీలను, కార్యాలయ పనితీరును ఆయన పరిశీలించారు. శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ డాక్టర్ ఆర్.మధుకర్‌రెడ్డి సంఘ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘ కార్యక్రమాలను కమిషనర్‌కు తెలియజేశారు. గత ఐదేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను, రైతులకు అందించిన సేవలను ఆయన వివరించారు. ఈ సందర్భంగ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కె.సురేంద్రమోహన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి చైర్మన్ మధుకర్‌రెడ్డితో పాటు పాలకవర్గం చేసిన కృషి అభినందనీయమని అన్నారు. సంఘంలో జరిగే లావాదేవీలు, సంఘ కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న ఎరువులు, విత్తనాలు, సదుపాయాలను, ఫార్మ్ రైజ్ వన్ ప్రాజెక్టు ద్వారా పండ్లు, కూరగాయాలు కొనుగోలు రైతులకు ఉపయోగకరంగ ఉంటుందన్నారు. ఆ తరువాత యాడారం గ్రామంలోని వెంకట్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని కమిషనర్ కె.సురేంద్రమోహన్ సందర్శించి ఫార్మ్ రైజ్ వన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సొసైటీ ద్వారా బయట మార్కెట్ ధర కన్నా 10శాతం అదనంగ ఎక్కడ డబ్బులు అందుతున్న విదానాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ద్రాక్ష పంట సాగు దిగుబడి, మార్కెటింగ్, స్టాక్, కోల్డ్ స్టోరేజీ వాటి గురించి రైతును ఆయన అడిగి తెలుసుకున్నారు. శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు, డిసిఓ వెంకట్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, సిఇఓ నర్సింలు, పలువురు డైరక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యాడారం గ్రామంలోని ద్రాక్ష తోటను సందర్శించి పంటను పండ్లను పరిశీలించిన రాష్ట్ర కమిషనర్ కె.సురేంద్రమోహన్, చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం

ప్రభుత్వశాఖల్లో పెరుగుతున్న అవినీతి

రోజుకొకరు పట్టుబడుతుండటమే నిదర్శనం

నవాబుపేట 02,ప్రభాతవార్త :

ప్రభుత్వశాఖల్లో అవినీతి రోజురోజుకూ పెరిగిపోతోంది. జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజూ ఎసిబికి పట్టుబడుతున్న ఉదంతాలే ఇందుకు నిదర్శనం. మండలంలో కొందరు అవనీతి అధికారులు ఉన్నారని వారి భరతం పడితే సంతోషించేవారమని, ఏ అధికారి ఏ విధంగా అవినీతికి పాల్పడుతున్నారు. మండలంలో ఇద్దరు వీఆర్వోలు, ఒక ఎస్ఐ గతంలో అవనీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన చరిత్ర లేకపోలేదని మండలంలో అమాయక ప్రజలనుండి భారీమొత్తం లంచాలు గుంజుతున్నారని వారిపై నిఘాకూడా ఉన్నదన్న ప్రచారం జోరందుకుంది. లక్షల్లో వసూళ్ళు కొనసాగుతున్నాయని అయినా పనులు మందగమనంలోనే కొనసాగుతున్నాయని ఈ నేపథ్యంలోనే ఈ విషయాలు చర్చకు దారి తీస్తున్నాయని పలువురు అంటున్నారు. డబ్బులు ఇచ్చినా పనులు జాప్యం కావడంతో ఆందోళనలో ఈ విషయాన్ని ఇతరులతో పంచుకునే తరుణంలో సమాచారం ఎసీబీవరకూ వెళుతున్నట్లు తెలుస్తోంది. ఏ ఒక్క శాఖ ఇందుకు తీసిపోలేదని పనులను బట్టి డిమాండ్ ఉంటున్నదని అంటున్నారు. ప్రశ్నించేవారే అధికారులకు తొత్తులుగా మారుతున్నారని వారి పనులు చేయించుకుని ప్రజలను గాలికి వదిలేస్తున్నారని ఈ నేపథ్యంలోనే అడిగేనాథుడు లేక ఈ విధానం కొనసాగుతున్నదని పలువురు అంటున్నారు. గతంలో అవినీతి అధాకారుల వలలో పడిన ఓ అధికారి జీవితం చిన్నాభిన్నమైయిందని చివరకు కాళ్ల బేరానికి దిగజారిన ఉదంతం మరువలేమంటున్నారు.

గతంలో ఓ ఉన్నత అధికారి ఈ ప్రాంతంలో పనిచేసి ఇతర ప్రాంతానికీ బదిలీపై వెళ్ళారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం పాడై మంచాన పడిఉన్నారని ఆయనను విధుల్లో భాగంగా మరో కిందిస్థాయి ఉద్యోగి కలిసినప్పుడు లంచాలు తీసుకోవడం మహాపాపమని ఇదుగో దాని పర్యవసానమంటు హితవు చెప్పారని కూడా దిగువస్థాయి సిబ్బంది చెప్పుకుంటున్నారు. చేస్తున్న పనికి ప్రభుత్వం తగిన పరిహారంగా తగిన వేతనాలు అంధిస్తున్నప్పుడు అత్యాశకుపోయి పాపాన్ని మూటకట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ఏదో ఓ రకంగా దాని మూల్యం చెల్లించుకోక తప్పపదని హెచ్చరిస్తున్నారు.

లంచాలు పోసి పనులు చేసుకునే వారు దర్జాగా ఉన్నారని లంచాలు ఇవ్వలేని వారు చెప్పులు అరిగేవరకు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని కొందరు నిజాయితిగల అధికారులు ఉన్నారని వారి పరిధిలో పనులు చక్కబెట్టినా లంచగొండి అధికారులు పనులను నాన్చుతూ పబ్బం గడుతున్నారని ఈలాంటివారి సరైనా గుణపాఠం అవనీతి నిరోధక శాఖకు పట్టించడమే సరైన పని అని అంటున్నారు.

ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

నవాబుపేట మార్చి 2,ప్రభాతవార్త : రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర బీసి కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రదపటేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉద్యమ కారుడు అమరుడు మహేందర్‌రెడ్డి 9 వ వర్ధంతి కార్యక్రమాన్ని అమరుని కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన రోడ్డు ప్రక్కన గల మహేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో సమకాలీన ఉద్యమ కారుడు మహేందర్‌రెడ్డి లేని లోటు అనునిత్యం కనిపిసుతనందని అన్నారు. ఆయన ఉద్యమం పట్ల కనబరిచిన నిబద్ధత ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థి నాయకునిగా చురుకైనా ప్రాత్రపోషించారని గుర్తుచేశారు. అధికార ప్రభుత్వం ఉద్యమ కారులకోసం ఇచ్చిన హామిలను అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యకమ్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ శాంతకుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, కోశాధికారి మానిక్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగేశ్, తిమ్మనిశంకర్, ప్రభాకర్‌రెడ్డి, రేసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మానిక్‌రెడ్డి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

సిసి రోడ్డు పనులను పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న వికారాబాద్ జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు యు రవీందర్

మర్పల్లి మార్చి 02 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు యు రవీందర్ అన్నారు. ఆదివారం నాడు మర్పల్లి మండలం గుర్రం గట్టు తాండాకు మహాత్మగాంధీ జాతీయ ఉపాదిహామీ పథకంకింద మంజూరైన సిమెంట్ రోడ్డు పనిని పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడెతూ వికారాబాద్ శాసనసభ్యులు శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు అదికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోను కోట్లాదిరూపాయలు తీసుకోచ్చిజిల్లా అభివృద్ధి చేస్తున్నారని అయిన అన్నారు.ఒక్క బూచన్‌పల్లి గ్రామానికే ఎస్టీ వెల్ఫేర్ ద్వారా జాజిగుబ్బడి తాండా నుండి బుచ్చన్ పల్లి వరకు రెండు కోట్లా రూపాయలతో తార్‌రోడ్డు నిర్మణం,1.63 కోట్లాతో గుర్రంగట్టు తాండా రోడ్డు 9లక్షలతో తాగునీటి పైపులైను పనులు చెయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

అధ్యక్షుడు పి. అర్జున్ రావు

ఆమనగల్లు, మార్చి2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, ఏడాదిన్నర కాలంలోనే ప్రజలు రేవంత్ రెడ్డి పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అలుపెరుగని ప్రజాపోరాటానికి ప్రజలు బాసటగా నిలుస్తున్నారని, ప్రస్తుతం తెలంగాణ ప్రజానీకం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వ పాలన కోరుకుంటున్నారని ఆయన ఉద్ఘాటించారు. ఆమనగల్ మండల కేంద్రంలో ఆదివారం అర్జున్ రావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ క్రియాశీలక నాయకులు దోనాదుల కుమార్, సోనా శ్రీను నాయక్, సరిత పంతు నాయక్ తోపాటు ఇతరులతో కలిసి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.అనంతరం అర్జున్ రావు స్వయంగా తయారు చేయించిన బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు. అనంతరంవిలేకరులతో మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇబ్బందులు తప్ప ఒరగ బెట్టిందేమీ లేదని విమర్శించారు.రైతు భరోసా, రుణమాఫీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం లభించక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కెసిఆర్ పాలనలో స్వర్ణయుగముగా ఉన్న వ్యవసాయ రంగం నేడు రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో పూర్తిగా నిర్వీర్యం అయిందని విమర్శించారు. సక్రమంగా కులగణన చేపట్టక బీసీలకు అన్యాయం జరిగిందని విమర్శించారు.ఆరుగ్యారంటీల హామీల అమలులో రేవంత్ సర్కారుపూర్తిగా వైఫల్యం చెందిందని ఆంోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు తెలంగాణ ప్రజానీకం సిద్ధంగా ఉందని అర్జున్ రావు జోష్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువ చేసి వారిని చైతన్య పరుస్తున్నామని, ప్రజాబలంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించి గ్రామస్థాయి నుండి తిరిగి పట్టు సాధిస్తామని అర్జున్‌రావుధీమావ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, పరమేష్, వెంకటయ్య, లక్ష్మణ్, వెంకటయ్య, కుమార్, జంగయ్య పాల్గొన్నారు .



ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

పాపిరెడ్డినగర్‌కాలనీలో ఉచిత వైద్య శిబిరం

శేరిలింగంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : పేదలకు వైద్యసదుపాయాలను అందించేందుకు స్వచ్ఛందంగా ఉచిత వైద్యసేవలను అందించటం అభినందనీయమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నల్లగండ్లలోని సిటిజన్ స్పెషాలిటి అసుపత్రి,జేసీఐ సికింద్రాబాద్ వాకర్స్ టౌన్,జేసీఐ ఇండియా రైజ్ అప్ 2025 వారి ఆధ్వర్యంలో పాపిరెడ్డినగర్‌కాలనీలోని జీహెచ్ఎంసీ మల్లీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రాగం నాగేంర్‌యాదవ్,జేఐసి ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుమిత్ గోయల్,జేఐసి ఇండియా జోన్ 12 ప్రెసిడెంట్ చతుర్వేది సంయుక్తంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఐసీ ఇండియా జోన్ 12 రీజియన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్,హెచ్‌జీఎఫ్ ప్రెసిడెంట్ సుమతి,శెక్రటరీ క్రాంతి,స్థానిక సీనియర్ నాయకులు బద్దం కొండల్‌రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్,వార్డు సభ్యురాలు శ్రీకళ వెంకటేశ్వర్లు, కుమారి, లక్ష్మీ, జయ,అరుణశ్రీ,సాయి, రవి,స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను కలిసిన సురేందర్



మంద కృష్ణమాదిగను కలిసిన భెల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

శేరిలింగంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : మాదిగ హక్కుల పరిరక్షణకు, భెల్ మాదిగ ఉద్యోగుల సంక్షేమానికి ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భెల్ అద్యక్షుడు సురేందర్ స్పష్టం చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భెల్ అధ్యక్షులు సురేందర్, తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ అద్యక్షులు దేవేందర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిహెచ్ఈఎల్‌లో మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను మందకృష్ణ మాదిగకు వివరించారు. యూనిట్‌లో ఎదుర్కొంటున్న కొన్ని కీలకమైన సమస్యలను తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భెల్ అద్యక్షులు సురేందర్ వివరించారు. ఏలాంటి సమస్యలున్న తాను అండగా ఉంటానని కృష్ణమాదిగ హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి : రాజయ్య

హుడా ఫేజ్ 2 రెసిడెన్షియల్ సొసైటీ కార్యవర్గాన్ని సత్కరిస్తున్న దృశ్యం

శేరిలింగంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు అందరి భాగస్వామ్యంతో శక్తివంచనలేకుండా కృషిచేస్తానని హుడా ఫేజ్-2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జి.రాజయ్య అన్నారు. హుడా ఫేజ్-2 రెసిడెన్షీయల్ వెల్ఫేర్‌సొసైటీ ఎన్నికలను స్థానిక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా కే.రామకృష్ణ, ఆర్కిటెక్ ఇంజనీర్ ఎస్. రాజశేఖర్ వ్యవహరించారు. హుడా ఫేజ్-2 రెసిడెన్షీయల్ వెల్ఫేర్‌సొసైటీ నూతనఅధ్యక్షుడిగా జి.రాజయ్య, ఉపాధ్యక్షుడిగా ఆర్.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సిద్దిరాములు, కోశాధికారిగా రామరాజులను కాలనీ సభ్యుల మద్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జైరాంరెడ్డి, విద్యాసాగర్,భూలోకరావు, వీరారెడ్డి, ఏ.పకీరయ్యలను నియమించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు ఉరిటి వెంకట్రావు హాజరై పాత,కొత్త కమిటీల సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జి.రాజయ్య మాట్లాడుతూ.. హుడా కాలనీ ఫేజ్2లో కొన్ని సమస్యలున్నాయని, వాటిని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు : శ్రీనివాస్

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బాలల రక్షణ అధికారి శ్రీనివాస్

చార్మినార్, మార్చి 2 ప్రభాతవార్త : బాలికలు పట్టుదలతో చదివితే అన్ని రంగాలలోను ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని హైదరాబాద్ జిల్లా బాలల రక్షణ అధికారి శ్రీనివాస్ అన్నారు.పాతబస్తీ దూద్‌బౌలి అశ్రిత్ హోంలో ఆదివారం జరిగిన సిబిసిపి అవేర్‌నెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలు బస్తీలకు చెందిన పేద కుటంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు ధైర్యం, పట్టుదలతో చదువుకోవాలని, తల్లి దండ్రులు పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అశ్రిత రెయిన్ బో హోమ్ ఆశ్రమం డైరెక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ పేద బాలికలకు విద్యతో పాటు ఉచిత వసతిని అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఒసిలు విజయ్‌భాస్కర్, రాంరెడ్డి,అశ్రిత్ రెయిన్‌బో ఆశ్రమం డైరెక్టర్ నాగరాజు, ప్రొగ్రాం మేనేజర్ వి.పర్వతాలు,అశ్రిత రెయిన్ బో హోం ప్రతినిధులు అనిత, లక్ష్మీ పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాల్మన్ రాజ్

చిక్కడపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాల్మన్‌రాజ్ అన్నారు. ఆదివారం క్రిస్టియన్ జేఏసీ సెక్రెటరీ పద్మాకర్ నాయుడు అభినంద సత్కార సభ జరిగింది.ఈ సందర్భంగా పద్మాకర్ నాయుడు సహకారంతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అండదాన కార్యక్రమాన్ని సాల్మన్ రాజు ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ సభ్యులు దీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తమ జేఏసీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనే ధ్యేయం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్‌లో భాగంగా ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ రాష్ట్ర సమగ్ర శిక్ష అభి యాన్ నిధులుతో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాందీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా భివృద్ధికోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగానే విద్యార్థులకు ఉపయోగకరమైన,అవసరమైన అదనపు తరగతి గదులను త్వరగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు చరవాణిలు, టీవీలకు దూరంగా, విద్యకు దగ్గరగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ రాం కుమార్, డీఈ ఖలీముద్దీన్, ఏఈ శ్యాంప్రసాద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజుయాదవ్, గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజ్‌ముదిరాజ్, వార్డు సభ్యురాలు శ్రీకళ, రాజ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, పాండుముదిరాజ్, రవీందర్, సయ్యద్ నయిమ్, ఉపాధ్యాయులు కరుణ, వీరేశం, ఆంజనేయులు, పద్మావతి, విజయ, పద్మకుమారి, సూర్యప్రభ, శ్రీనివాసులు, కిశోర్, సుజాత, పద్మావతి, విద్యార్థులు, స్థానిక కార్యకర్తలు గణేశ్‌ముదిరాజ్, మల్లేశ్, నటరాజ్, మహేందర్‌సింగ్, సలీం, కుమారి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రశాంతత, ఆనందాన్నిచ్చేవి కళలే

తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల

చిక్కడపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: ఆత్మవిశ్వాసం పోటీతత్వాన్ని పెంపొందించుకుని లక్ష్యం వైపు అడుగులు వేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల అన్నారు.ఆదివారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో ప్రముఖ రచయిత్రి, పాత్రికేయురాలు డాక్టర్ వనిత ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యలతో మూడు నెలలుగా నిర్వహించిన జానపద గేయ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ వెన్నెల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, నగర గ్రంథాలయం చైర్మన్ ఉపేందర్‌రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చేవి కళలు మాత్రమేనని, చిన్నారులు తమ అద్భుతమైన జానపద గేయాల ద్వారా సమాజహితానికి చైతన్యానినిక నిదర్శనమన్నారు. బాలబాలికలందరికి సృజన్మాత్మకశక్తిని, జానపద గేయాల ద్వారా పోటీలు ద్వారా ప్రోత్సహిస్తున్న డాక్టర్ వనితను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ మానవులకు మానసిక ప్రశాంతాన్ని ఆనందాన్ని ఆనందాన్ని ఇచ్చేది జానపద గేయాలు మాత్రమే అని పేర్కొన్నారు. అనునిత్యం సమస్యల వలయంలో చిక్కుక్కున్న మానవులకు మానసిక ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చేవి జానపద గేయాల ద్వార మాత్రమేనని అన్నారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా పోటీలు నిర్వహించి చిన్నారి బాలికల్లో ద్విగుణీకృతమైన శక్తిని వెలికితీసేందుకు కృషి చేస్తున్న డాక్టర్ వనితను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులు తమ అభిరుచుల మేరకు పిల్లల భవిష్యత్తును రూపొందించే ప్రయత్నం చేయడం కంటే వారికి ఏరంగంలో అభిరుచి, ఆసక్తి ఉంటుందో మేరకు వారిని ప్రోత్సహిస్తే మంచిదనాననరు. ప్రసిద్ధ పాత్రికేయురాలు డాక్టర్ వనిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకు యాంత్రికమైన సంబంధాలు పెరిగిపోతూ మానవ సంబంధాలు క్షిణిస్తున్న దుస్థితిలో ప్రజల మద్య సంబంధాలు పెంపొందించడమే తమ బాధ్యత అని అన్నారు. అంతరించిపోతున్న తెలుగు పల్లెపాటలు, పండుగ పాటలు, వృత్తిపాటలు, కర్షక గేయాలు, పోలీ పాటలు, పెండ్లిపాటలు, శ్రామిక గేయాలు, ఆటల పాటలు, హాస్యపు పాటలు, లాలిపాటలు, నాట్లు పాటలు, ఏరువాక పాటలు, దంపుళ్ళ పాటలు, ఉడుపుల పాటలువంటి పాటలెన్నో ఉన్నాయన్నారు.ఇవి మన సంపద అని, వాటిని కాపాడుకోవలనే సంకల్పంతో చిన్నారులకు, యువతీ యువకులకు జానపద గేయాల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హంస హోమియో మెడికల్ కళాశాలకు చెందిన వరస వ్యాఖ్యతగా వ్యవహరించారు.

బహుమతులు అందిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ తదితరులు

ద్వారకామాయి పీఠంలో చండీహోమం

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్‌లో ఆదివారం లోక కళ్యాణార్థం గణపతి చండీ హోమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రశాంతిహిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 5లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలోని 34వ తరానికి చెందిన దత్త సిద్ధాంత ఆదికర్త, పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఘనాపాఠి వేద పండితుడు రవి శర్మ పీఠాధిపతి గోపాలకృష్ణానందక స్వామీజీ, మాతాజీ మల్లాది విజయశ్రీలచే విశ్వ కళ్యాణం నిమిత్తం హోమ పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటల తర్వాత ప్రారంభమైన హోమ క్రతువు మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాగింది. చివరకు పూర్ణాహుతితో చండీహోమాన్ని పూర్తిచేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి చండీహోమానికి జాతీయ బిజెపి కోర్ కమిటీ సభ్యుడు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎల్‌బినగర్ అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, మీర్‌పేట్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు, హైదరాబాద్ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సురేష్, మీర్‌పేట్ ఎస్ఐలు సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీనటుడు రితిక్‌రోషన్

10 నుంచి సైకాలజిస్టులకు శిక్షణ

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: సైకాలజిస్టులు సమాజంలో అత్యంత కీలకపాత్రను పోషిస్తున్నారని. తమ కౌన్సింగ్ ప్రక్రియల్ని మరింతగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. ఇందుకుగాను కౌన్సింగ్‌లో వినూత్న ఆవిష్కరణలకు గాను పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం బలోపేతానికి మరింతగా నాయకత్వ లక్షణాలను పెంపొందిచుకో వాల్సిన అవసరం ఉందని, సంఘ సభ్యులకు నైపుణ్యాల పెంపుదల కోసం నిరంతరం శిక్షణలు అందిస్తున్నదని, ఇందులో భాగంగా ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్‌లో 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్' (శిక్షకులకు శిక్షణ) ఈ శిక్షణ రెండు తెలుగు రాష్ట్రాల సైకాలజిస్టులు, శిక్షకులు కావాలనుకునేవారికి ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని ఆయన తెలిపారు. నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏ.సుధాకర్, ఉమర్‌ఖాన్, సంయుక్త కార్యదర్శులు రాజుఆచార్య, శశికిరణ్, నాయకులు క్రిష్ణసాహితి, డాక్టర్ అర్చనా, వైదేహి, శ్రీపూజ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సైకాలజిస్టులు

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్

నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ గంధంగూడలో ఆదిత్య క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కేకే-2, జెఎన్నారమ్, విద్యానగర్, ఇందిరమ్మ కాలనీ, వాంబే కాలనీ, బైరాగిగూడ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఉచితంగా వైద్యం పొందారు. అవసరమైన వారికి మందులు ఉచితంగానే పంపిణీ చేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నగరీకరణ కారణంగా ఇక్కడి ప్రజలు యాంత్రిక జీవనంకు అలవటు పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోజులో ఆదాయం కోసం 8 నుంచి 12 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్న నేటి ప్రజలు ఆరోగ్యానికి కనీసం గంట సమయమైన కేటాయించాలని సూచించారు. ఇంత శ్రమించి సంపాదించిన సొమ్ముతో సంతోషకరమైన జీవితాన్ని అనుభవించాలంటే ఆరోగ్యం సహకారించాలన్న వాస్తవాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతీ రోజు ఉదయం ఒక గంట పాటు నడక, వ్యాయామం, కసరత్తు, ఆసనాలు, యోగ, ప్రాణాయామం ఇలా ఏదో ఒకటి చేయడంను దినచర్యలో భాగంగా మార్చుకోవాలని సూచించారు.

ఆరోగ్యంను కోల్పోతే సర్వం కోల్పోయినట్లే అని, ఆరోగ్యమే మహాభాగ్యమని మన పెద్దలు చెప్పిన ఆర్యోక్తులను నిరంతరం గుర్తుంచుకొని, ఆరోగ్యసంపాదనపై దృష్టి సారిం చాలని మల్లేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్, నాయకులు సురేష్‌గౌడ్, లక్ష్మణ్, రాం దాస్, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న తలారి మల్లేష్ ముదిరాజ్

రంజాన్ మాసం గ్రీటింగ్స్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న చంద్రశేఖర్ తదితరులు

రంజాన్ మాసం గ్రీటింగ్స్ పోస్టర్ విడుదల

చార్మినార్, మార్చి 2 ప్రభాతవార్త : రంజాన్ నెల ప్రారంభం కావటంతో రంజాన్ మాసం గ్రీటింగ్స్ తెలియజేసే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,బిజెపి మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,వైభవ్ సూర్య, ఫిల్మ్,టివి నటులు భార్గవ్ రెడ్డి,కవిత,వినయ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారని సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు.

ఘనంగా దూసరి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న లావణ్య, బుచ్చిరెడ్డి

హైదరాబాద్, మార్చి 2 ,ప్రభాతవార్త : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన సతీమణి గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి గోల్నాకలోని పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లను కటిచేసి, శాలువ, పుష్పాగుచ్ఛాలతో అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, నర్సింగ్‌యాదవ్, ఎస్.లక్ష్మణ్‌గౌడ్, గోల్నాక, నల్లకుంట, అంబర్‌పేట, కాచిగూడ డివిజన్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు పాల్గొని దూసరి శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేష్‌గౌడ్

సురేష్‌గౌడ్‌ను అభినందిస్తున్న కాలనీవాసులు

హైదరాబాద్, మార్చి 2 ,ప్రభాతవార్త : గోల్నాక డివిజన్ పరిధిలోని మారుతినగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక బస్తీ పెద్దలు, స్నేహితులు, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం సురేష్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సహాయసహకారాలతో రాజకీయాలకు అతీతంగా మారుతినగర్‌బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ ఎవరికి ఏసమస్య వచ్చినా ముందుంటానని పేర్కొన్నారు. తనను బస్తీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతినగర్ వెల్ఫేర్ కమిటీ అడ్వైజర్లు బాలకృష్ణ, మాధవరెడ్డి, మోహన్‌రెడ్డి, రాజులు, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా మారుతినగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నికైన సురేష్‌గౌడ్‌ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అభినందించారు.

బోనాల శ్రీనివాస్‌గుప్తకు సన్మానం

బోనాల శ్రీనివాస్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

బేగంబజార్, మార్చి 2 ప్రభాతవార్త: గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్తనుశంకర్‌జీ, హన్‌మాన్, అయ్యప్పస్వామి టేంపుల్ ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.నరేష్‌గౌడ్, కె.మోహన్‌గౌడ్, రాజ్‌కుమార్‌ముదిరాజ్ శివపార్వతుల ప్రసాదాన్ని అందచేశారు.

ప్రతి వ్యక్తి లక్ష్యాలు ఏర్పరుచుకుని ప్రణాళికలను రూపొందించుకోవాలి : డా. జయప్రకాష్‌నారాయణ్

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్న లక్ష్యాలు ఏర్పరుచుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. జయప్రకాష్‌నారాయణ్ చెప్పారు. ఆదివారం నాడిక్కడ అనురాగ్ యూనివర్సిటి నిర్వహించిన 'టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-25' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సైయంట్ వ్యవస్థాపకుడు డా.బి.వి.ఆర్.మోహన్‌రెడ్డి, బ్లూక్రాస్ వ్యవస్థాకరాలు అక్కినేని అమలతో కలిసి ఆయన మాట్లాడారు. 'నెక్స్ట్ ఈజ్ నౌ' అనే థీమాతో విభిన్న రంగాలకు చెందిన ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సాంఘిక సంస్కరణ, సాంకేతికత, వ్యవస్థాపకత, కళలకు సంబంధించిన అంశాల గురించి ప్రేక్షకులతో మాట్లాడారు. విద్యను విప్లవాత్మకంగా మార్చడం, నాయకత్వాన్ని పునర్నిర్మించడం నుంచి సృజనాత్మకత, సుస్థిరత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పెంచడంపై చర

4న శ్రీరామశతకం పుస్తకావిష్కరణ

నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:

సాహితీ కళాప్రవీణ స్వర్ణకంకణ సత్కార గ్రహీత, పద్యశిల్పి, యువ అవధానిచే రచించిన 44వ అష్టావధాన, పద్యకవి, సిహెచ్ భూమయ్య రచించిన శ్రీరామశతకం ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 4వతేదీన చాప్లా (కె) జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నరసింహులు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి, శంకరాభరణం బ్లాగు నిర్వాహకులు కంది శంకరయ్య, సమస్యా పృచ్ఛకచక్రవర్తి వరంగల్‌లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి తెలుగు భాషాభిమానులు, రచయితలు హాజరై ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసింహులు సూచించారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాపన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త:

భక్తుల కోరికలుతీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గాభవానీమాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయాప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని తమ మొక్కుబడిలోభాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరపాయల్లో పుణ్యాస్నానాలు ఆచరించి వనదుర్గమ్మకు బోనాలు సమర్పించి ఒడిబియ్యంనింపి కుంకుమార్చన, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు పడకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయసిబ్బంది రవికుమార్ సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌ల సహకారంతో తగుచర్యలు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటుచేశారు.

ముస్లాపూర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి శ్రీకారం

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అల్లాదుర్గం, మార్చి 2, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ముస్లాపూర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌గుప్తా పూజాకార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణపనులకు ఆదివారం శ్రీకారంచుట్టారు. ఈసందర్భంగా ముస్లాపూర్ గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేష్‌గుప్తా మాట్లాడుతూ 5లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్‌నిధులతో సిసిరోడ్డునునిర్మిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధిబాటలో పయనిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు టేక్మాల్ వెంకట్, నాయకులు చక్రపాణి, రాజు, మైనుద్దీన్, పుండరీకం, రాజ్‌కుమార్, దుర్గయ్య, కిష్టయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కండేశ్వర ఆలయంలో విగ్రహప్రతిష్ఠాపన

-హాజరుకానున్న మహర్షులు, సాధుసంతు



విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముస్తాబైన మార్కండేశ్వరాలయం

నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:

పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో కొత్తగా నిర్మించిన మార్కండేశ్వర ఆలయంలో ఈనెల3వ తారీఖునుంచి 6వతేదీవరకు విగ్రహాల ప్రతిష్ఠాపన పూజాకార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, పద్మశాలీలు పేర్కొన్నారు. యతీశ్వరులు, మునులు, సాధుసంతులు, ప్రముఖులసమక్షంలో ఆలయంలో బ్రహ్మసూత్రలింగాన్ని ప్రదర్శించనున్నట్లు బ్రహ్మశ్రీ గురురాజుశర్మ పేర్కొన్నారు. తమిళనాడురాష్ట్రం మహాబలేశ్వరంనుంచి తీసుకువచ్చిన విగ్రహాలను రంగస్థలం పీఠాధిపతులు మాధవానందసరస్వతీమహారాజ్ నేతృత్వంలో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులుకావాలని నిర్వాహకులు, ఆలయ అర్చకులు సూచించారు.

మరమ్మతులకోసం రోడ్డెక్కిన ప్రజలు

-గోతుల్లో మట్టిపోసి చిన్నారి నిరసన

రోడ్డుపై గోతుల్లో చిన్నారి మట్టినినింపి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, మార్చి 2, ప్రభాతవార్త:

దశాబ్దకాలంగా రోడ్డుప్రమాదాలకు కారణమైన ఆర్ఆర్30రోడ్డును బాగుచేయాలని డిమాండ్‌చేస్తూ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 300 మంది ప్రజలు ఆదివారం రోడ్డెక్కి నిరసన వ్యక్తంచేశారు. రోడ్డుపై ఏర్పడ్డ గోతుల్లో చిన్నారులు తట్టలో మట్టితీసుకువచ్చి గోతులుపూడ్చి, రోడ్డును ఊడుస్తూ వినూత్నరీతిలో నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో పలుమార్లు రోడ్డుబాగుచేయాలని నిరసన వ్యక్తంచేసిన ప్రతిసారీ తూతూ మంత్రంగా పనులుచేసి అధికారులు, పాలకులు చేతులు దులుపుకున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఓప్రముఖ నిర్మాణసంస్థ నిర్వాకం మూలంగానే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని, ఆసంస్థ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు అభివృద్ధిపనులు వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నర్సారెడ్డిపై విమర్శలు చేస్తే సహించం

-నాయిని యాదగిరికి రాజకీయ భిక్ష పెట్టింది నర్సారెడ్డి

-గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 2, ప్రభాతవార్త:

టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరిని తెలుగు దేశంనుండితన్నితరిమేస్తే కాంగ్రెస్‌పార్టీలో రాజకీయ భిక్షపెట్టిన మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, సందీప్, లింగారావు, కృష్ణగౌడ్, మాజీ ఎంపిపి మోహన్, గజ్వేల్‌పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, రవీందర్‌గుప్త, సాజిద్‌బేగ్, సమీర్‌లు హెచ్చరించారు. ఆదివారం గజ్వేల్‌పట్టణంలోని ఓప్రైవేట్ ఫాంహౌజ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నామినేటెడ్ పదవులకోసం పాకులాడుతున్న నాయిని యాదగిరి, మద్దూరి మల్లారెడ్డి, శ్రీనివాస్‌గుప్తలాంటి వ్యక్తులకు పార్టీ పదవులను కట్టబెట్టిన నర్సారెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. వారు గత చరిత్ర గుర్తుచేసుకుంటే బాగుంటుందని, కనీసం కౌన్సిలర్‌గా గెలవని నాయిని యాదగిరి గజ్వేల్ కాంగ్రెస్‌పార్టీలో విభేదాలు సృష్టిస్తూ పక్కపార్టీ నేతలతో స్నేహపూర్వకంగా ఉంటున్నారన్నారు. వందల ఎకరాల ఆస్తులను కలిగి ఉన్న నర్సారెడ్డి రాజకీయం కోసమే ఆస్తులు అమ్ముకొని అప్పులపాలు అయినా కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కష్టపడుతున్నారన్నారు. పదేళ్ళ కెసిఆర్ ప్రభుత్వంలో ఇప్పుడు విమర్శిస్తున్న నాయకులు ఎక్కడ దాక్కున్నారన్నారు. 2014 ఎంపి ఉప ఎన్నికల సమయంలో అప్పటి ఎన్నికల ఇంచార్జ్‌గా మంత్రి గీతారెడ్డి, టిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశీచంద్‌రెడ్డి గజ్వేల్‌కువచ్చిన సందర్భంగా మద్దూరి మల్లారెడ్డితో మాట్లాడగా ఆయన చేతులెత్తేసిన విషయం గుర్తుకుతెచ్చుకోవాలని స్పష్టం చేశారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో నాయిని యాదగిరి ఆడిన రాజకీయక్రీడ వల్ల కాంగ్రెస్‌పార్టీని భ్రష్టుపట్టించారని పేర్కొన్నారు. మాజీఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి వెన్నుపోటు పొడుస్తూ మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా ఇతర పార్టీలవైపు చూస్తున్నట్లు విమర్శించారు. నాయిని యాదగిరి నర్సారెడ్డిపై విమర్శలు చేయడం సరైంది కాదని హెచ్చరించారు. గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ పదవి కోసమే నాయిని యాదగిరి కొత్తనాటకానికి తెరలేపగా, రిజర్వేషన్‌లో భాగంగా ఓసికేటగిరి వస్తే ఆయనకు పదవిని ఎలాయిస్తారని ప్రశ్నించారు. నాయిని యాదగిరి వెన్నుపోటు రాజకీయాలను ఆధారాలతో కాంగ్రెస్ అధిష్ఠానందృష్టికి తీసుకెళ్తామని, కాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణచర్యల కింద నాయిని యాదగిరిపై,ఇతర నేతలపై అధిష్ఠానం చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుకేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏఎంసిడైరెక్టర్ డాక్టర్ వహీద్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, బెజుగామ శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, అంజద్, నీల శ్రీనివాస్, డాక్టర్ యాదగిరి, బాల్‌రెడ్డి, కిషన్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, హజార్, డప్పు గణేష్, బాలాగౌడ్, కొడకండ్ల బాలు, గుండు లక్ష్మణ్, శివులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం

-విద్యుత్ శాఖ డైరెక్టర్ సాయిబాబా

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న విద్యుత్‌శాఖ డైరెక్టర్ సాయిబాబా

ములుగు, మార్చి 2, ప్రభాతవార్త:

రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని విద్యుత్‌శాఖ డైరెక్టర్ సాయిబాబా పేర్కొన్నారు. ములుగుమండలంలోని 33కెవి క్షీరసాగర్, 133 కెవి తునికిబొల్లారం సబ్‌స్టేషన్లను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చేవేసవిని దృష్టిలోపెట్టుకొని ప్రజలకు, రైతులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని ఇప్పటికే విద్యుత్‌శాఖ అధికారులకు సూచించామని తెలిపారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఈ భానుప్రకాష్, ఏడిఈ జి.శ్రీనివాస్, ఏఈ పి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పవిత్రరంజాన్ మాసం ఆరంభం

-ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు

సంగారెడ్డిలో పండ్ల దుకాణాలు కనువిందు చేస్తున్న దృశ్యం

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 2, ప్రభాతవార్త:

ముస్లింసోదరులు ఎంతో పవిత్రముగా భావించే రంజాన్‌మాసం ఆదివారం నుండి ప్రారంభమైంది. ఇస్లాం కాలమానంప్రకారం రంజాన్ నెలవంక దర్శించిన తర్వాతరోజునుంచి ఈపవిత్రమాసం ప్రారంభమౌతుంది. ఈమాసంలో ముస్లింసోదరులు కఠోర ఉపవాసదీక్షలను పాటిస్తారు. ఎక్కువ సమయం దైవారాధనలో ఉంటారు. మానవాళికి ముక్తిమార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పవిత్రమైన "ఖురాన్" గ్రంథం అవతరించిన మాసమిది. అందుకే ఈమాసానికి అత్యంతప్రాధాన్యం ఉంది. శనివారంసాయంత్రం నెలవంక కనిపించడంతో ఆదివారం ఉదయంనుండి ఉపవాసదీక్షలు ప్రారంభమయ్యాయి. నెలరోజులపాటు రాత్రి ఇషాఅనమాజ్ తర్వాత ప్రత్యేకంగా తరాబి నమాజ్ చేస్తారు. రంజాన్‌మాసం ప్రారంభంకావడంతో సంగారెడ్డి పట్టణంలోని ప్రధానకూడళ్లలో పండ్లు, ఫలహారాలు, ఇతర తినుబండారాల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

జాతీయసమైక్యత శిబిరానికి తారా అధ్యాపకుడు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 2, ప్రభాతవార్త:

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన అర్థశాస్త్ర అధ్యాపకుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్‌అధికారి డాక్టర్ జగదీశ్వర్ ఒరిస్సాలో జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయసమైక్యత శిబిరానికి తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని ఆరుగురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందానికి కాంటినెంట్ లీడర్‌గా ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు.

ప్రభుత్వాల నిరంకుశ ధోరణిని ఎదిరించాలి

-ప్రొఫెసర్ చింతకింది కాశీం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాశీం

గజ్వేల్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త:

ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ మేధావులు ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వాలను అవసరమైనప్పుడు ప్రశ్నించాలని ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం పేర్కొన్నారు. టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించిన విద్యాసదస్సు, రిమ్మనగూడ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రాజులు ఉద్యోగవిరమణసభలో పాల్గొని మేధావులపాత్ర అనే అంశంపై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షోభకాలంలో ఎన్ని అణచివేతలు ఎదురైనా సమాజశ్రేయస్సుకు పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. భారతదేశం అన్నిమతాలు, కులాలతో సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమని, భారతదేశ ఉపాధ్యాయులు, మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయదర్శిని సంపాదకులు ప్రకాష్‌రావు, ఏపిటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రామచంద్రం, వై.అశోక్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.నరేందర్, జోన్‌పరిధిలోని అధ్యక్షులు నాగరాజు, పర్వతం నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు విద్యాసాగర్, రాజనర్సింహ, వెంకట్, నాయకులు ఎల్లయ్య, మల్లయ్య, శంకర్, పరమేశ్వర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్లాపూర్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

అల్లాదుర్గం, మార్చి 2, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ముస్లాపూర్‌లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థులు ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పాఠశాలలో 2004-05 విద్యాసంవత్సరంలో 10వతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒకచోట కలుసుకుని నాటిస్మృతులను నెమరేసుకున్నారు. నాటు విద్యాబుద్ధులు నేర్పించిన పూర్వ ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాజేష్‌కుమార్, విజయ్‌కుమార్‌స్వామి, రాంచందర్‌రావులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. 2దశాబ్దాల తరువాత కలుసుకున్న విద్యార్థులు ఒకచోట చేరుకోవడంతో పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రమేష్, శివకుమార్, మొగులయ్య, అనిల్, వెంకటేశం, కృష్ణ, నర్సింలు, వినోద్,ముఖేష్, బీరప్ప, మల్లేశం, కిష్టయ్య, రమేష్, శివరాజ్, రాజు,యాదయ్య, వీరమణి, నరసమ్మ, సుజిత, సంగీత, నవనీత, శశికళ, నిర్మల, మహేశ్వరి, శ్రావణి భూలక్ష్మి పాల్గొన్నారు.

కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం

-రిజర్వేషన్ ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టుల భర్తీ

-డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

సిసి రోడ్లు పనులను ప్రారంభిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

వర్గల్, మార్చి 2, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీకి కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, అలాగే రిజర్వేషన్ ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టులభర్తీలో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారం హరిజనవాడలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే అక్కడే ఉన్న పేద ఎస్సీ మహిళ ఇంటి మంజూరీకి ప్రతిపాదించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు స్పష్టంచేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో సంక్షేమపథకాలను అర్హులైనవారందరికీ వర్తింపజేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీకి విధేయులై పనిచేయాలని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఆధారాలతో పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదుచేస్తామని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సిసిరోడ్లు, మురికికాల్వల నిర్మాణానికి సిఎం రేవంత్‌రెడ్డి రూ.5కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాలలో భాగమవుతుండగా, తాను నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు, ప్రజలకు ఏసమస్యవచ్చినా తనదృష్టికి తేవచ్చని, రాష్ట్రంలోనే ప్రాధాన్యత కలిగిన గజ్వేల్ నియోజకవర్గంపై అధిష్ఠానం ప్రత్యేకదృష్టి ఉందని వివరించారు. కార్యక్రమంలో మాజీఎంపిపిమోహన్, మండలపార్టీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, నాయకులు గుండు నర్సింలుగౌడ్,భానుప్రసాద్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, పాశం వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, యాదగిరిగౌడ్, కిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మారెడ్డిగూడెంలో 7వేల కోళ్ల మృతి

-కోళ్లఫాంను పరిశీలించిన పశువైద్యాధికారులు

బొమ్మారెడ్డిగూడెం తండాలో మృతిచెందిన కోళ్ల దృశ్యం

చౌటకూరు, మార్చి 2, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలపరిధిలోని బొమ్మారెడ్డిగూడెం తండా సమీపంలోని ఓకోళ్లఫాంలో 7వేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. తండాకుచెందిన జుదావత్ ప్రవీణ్ తన వ్యవసాయక్షేత్రంలో సుగుణ ఇంటిగ్రేటెడ్ ఆధ్వర్యంలో ఫౌల్ట్రీఫాంను నిర్వహిస్తున్నాడు. నెల రోజుల క్రితం 9600 కోడిపిల్లలను తీసుకువచ్చి ఫౌల్ట్రీఫాంలో సాదుతున్నాడు. మూడురోజులుగా కోళ్లఫాంలో కోళ్లు మృతిచెందుతుండటంతో ఫాం నిర్వాహకులు ప్రవీణ్ మండల పశువైద్యాధికారి విశాల్‌కు సమాచారం ఇవ్వగా ఆదివారం పశువైద్యాధికారి కోళ్లఫారంకు చేరుకుని మృతిచెందిన కోళ్లను పరిశీలించారు. వైరస్‌సోకి 7వేల కోళ్లు మృతిచెందాయని, బతికున్న మిగతాకోళ్లుసైతం మరణిస్తాయని డాక్టర్ విశాల్ తెలిపారు. వైరస్‌తో మృతిచెందిన కోళ్లను వెంటనే మట్టిలో పూడ్చివేసి ఫౌల్ట్రీఫాంను శానిటేషన్ చేయాలని రైతు జదావత్ ప్రవీణ్‌కు సూచించారు. బర్డ్‌ఫ్లూతో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, మృతిచెందిన కోళ్ల కళేబారాన్ని పరీక్షలనిమిత్తం హైద్రాబాద్‌లోని లేబోరేటరీకి పంపిస్తామన్నారు. ఫిబ్రవరి 23న మండలంలోని తాద్దాన్‌పల్లి శివారులోని కోళ్లఫాంలో 900కోళ్లు వైరస్ బారినపడి మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే. బొమ్మారెడ్డిగూడెంలో 7వేల కోళ్లు మృతిచెందినట్లు తెలుసుకున్న ఉమ్మడిపుల్‌కల్ మండలప్రజలు బర్డ్‌ఫ్లూతోనే కోళ్లు మృతిచెందుతున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్

నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:

నారాయణఖేడ్‌కు చెందిన బక్షి రవీందర్ కుమార్తె వివాహవేడుకల్లో, మండలపరిధిలోని అబ్బెందగ్రామానికి చెందిన డాక్టర్ జగప్ప కుమారుల నూతనవస్త్రధారణ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్‌జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, టిపిసిసిసభ్యులు కె.శ్రీనివాస్‌లుపాల్గొని నూతన వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాగల్‌గిద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావుపాటిల్, వినోద్‌పాటిల్, శంకరంపేటపట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుగౌడ్, శంకరంపేట్ మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జహంగీర్, నాయకులు సతీష్ శెట్కార్, కొండల్, హావప్ప పాట్, రాజు, జగప్ప, నందు, పండరి, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:

మనూర్ మండలపరిధిలోని కమలాపూర్‌గ్రామానికి చెందిన కొట్టం మారుతిరెడ్డి కుమారుడు, కుమార్తెల, మండలకేంద్రమైన రేగోడ్‌గ్రామానికి చెందిన గోపాన్‌పల్లి శంకరప్ప కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేవెంట నాయకులు న్యాయవాది సంగన్న, నాయకులు అశోక్‌రావులున్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:

కంగ్టి మండలం బోర్గి, విఠల్‌వాడి గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా హనుమాన్ ఆలయాల్లో నిర్వహించిన విగ్రహాల ప్రతిష్ఠాపన పూజాకార్యక్రమాల్లో డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డితో కాంగ్రెస్‌పార్టీ నాయకులు విఠల్‌రెడ్డి, బాబు పటేల్, మల్లారెడ్డి, ప్రభాద్‌రావు, జగదీష్, బబి రాజు, బాబు తదితరులు ఉన్నారు.

మైకోడ్‌లో భక్తిశ్రద్ధలతో హోమాలు

మైకోడ్‌లో యజ్ఞం చేస్తున్న దంపతుల దృశ్యం

మనూర్, మార్చి 2, ప్రభాతవార్త:

గ్రామం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రతిమాసం మొదటి ఆదివారం వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామ దంపతులచే యజ్ఞహోమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మార్చి మాసంలో మొదటి ఆదివారం గ్రామంలో యజ్ఞం పూజాకార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజాకార్యక్రమాలకు చేరుకున్నభక్తులకు తీర్థప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థికసహాయం

కోహెడ, మార్చి 2, ప్రభాతవార్త:

మండలపరిధిలోని విజంపల్లిగ్రామంలో నూతన వధువుకు ఆదివారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు. యూనియన్‌సభ్యులకు యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో యూనియన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ అన్నాడి జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, యూనియన్ వైస్ చైర్మన్ కొంకటి మల్లేశం, మాజీ చైర్మన్ వెంకటస్వామి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్

క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన వజ్రేశ్ యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 2, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ కాచవాని సింగారంలో ఆల్ఫా క్రికెట్ మైదానంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంటును నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఫీర్జాదీగూడ కార్పోరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత ఆహ్వానం మేరకు వజ్రేశ్ యాదవ్ పాల్గొని టోర్నమెంటును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీర్జాదీగూడ కార్పోరేషన్ పార్టీ అధ్యక్షుడు టి. రవి, మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ నాయకుడు పల్లె ఆనంద్

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 2 : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశామాషీ నాయకుడు కాదని, నిస్వార్థంగా పనిచేసే ఉద్ధండుడని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం మొదటి అంతస్తు స్లాబ్ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించిన కార్యక్రమంలో పల్లె ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరికీ సాధ్యం కాని పనులను సుసాధ్యం చేయడమే నాయకుడి గొప్ప లక్షణమని అన్నారు. నేటి సమాజంలో పదవులు వస్తే ఎంత సంపాదించాము..? ఎంత వెనకేసుకున్నాము..? తాము సంపాదించింది కాక తరతరాలకు సరిపడా ఆస్తులను సంపాదించే నాయకులను చూశాము గానీ ఇలా తన పేరు పలుకుబడితో ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోట్లాది రూపాయలు వెచ్చించి దాన్ని నిర్మించి ప్రభుత్వానికి అందజేసే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు. స్వార్థ చింతనతో ఉండే నాయకులకు భిన్నంగా ఎమ్మెల్యే శంకర్ ఆవిర్భవించారని కొనియాడారు. ఈ సమాజానికి ఏదో ఒకటి అందజేసే ప్రయత్నంలో తనవంతుగా కోట్లాది రూపాయలతో ప్రభుత్వ కళాశాల భవనాన్ని నిర్మించి పేద ప్రజలకు అంకితమివ్వడం అనేది ఎవరు ఊహించని గొప్ప పరిణామమని అన్నారు. ఎంతో మంది నాయకులను, ఎమ్మెల్యేలను చూశానని, కానీ ఇంత గొప్ప ధైర్యం ఎవరు చేయలేదని అన్నారు. తెలంగాణ చరిత్రలో ఇదో మైలురాయిగా నిలబడుతుందని, ఎమ్మెల్యే శంకర్ రాజకీయ కీర్తి ప్రతిష్టలతో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇదొక గొప్ప విద్యా యజ్ఞం అని అభివర్ణించారు. ఎమ్మెల్యే శంకర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ప్రాంతంలో ఇలాంటి నాయకులు ఉద్భవిస్తే సమాజానికి ఎంతో కొంత మేలు జరుగుతుందని అన్నారు.

నహీద్ జహాన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కొందుర్గు, ప్రభాతవార్త,మార్చి 2 : ఆదిలాబాద్‌లో జరిగిన ఖేలో ఇండియా టోర్నమెంట్‌లో అమ్మాయిల 45 కిలోల జూనియర్ విభాగంలో ఎంపికైన కుమారి నహీద్ జహాన్‌ను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న నహీద్ జహాన్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తనవంతు ప్రోత్సాహకంగా పదివేల రూపాయల నగదును నహీద్ జహాన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు ఎదిర రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బి.నర్సింలు, జిల్లెల్ల రమేష్, శ్రీకాంత్ గౌడ్, రమేష్, దినేష్ సాగర్, గుడిసె బాలరాజు, దొడ్ల దామోదర్‌రెడ్డి, చిప్ప చంద్రశేఖర్, పాల్గొన్నారు.

సంజీవ అంజనేయస్వామి ఆలయంలో ధ్వజ స్థంభం స్థాపన

ఉప్పల్, మార్చి 2 ప్రభాతవార్త : రామంతాపూర్ కామాక్షిపురంలోని శ్రీ శ్రీ సంజీవ అంజనేయస్వామి ఆలయంలో నందీశ్వర, నాగదేవత, సుబ్రహ్మణ్య స్వామి, దత్తాత్రేయస్వామి సహిత ధ్వజ స్థంభ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు దేవతపూజలు, ధాన్యా వాసం, అధివిసారిక, అవాహిత నోమామి, పంచసూక్త హోమాలు, శ్రయారి వాసం, పుష్పాదివాసం, మంగళహరతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, చింతోజు శ్రీనివాసాచారి,తిండేరు హన్మంతరావు, తిండేరు సురేఖ, గడ్డం సాయికిరణ్, వల్లపు జగన్‌యాదవ్, ఉలుగొండ నారాయణదాసు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు గాదె నాగరాజు, కోశాధికారి ఎస్.కృష్ణారావు, గణేష్‌చారి, బాలరాజు, అంజయ్యపటేల్, కె.శ్రీనివాసరావు, గడ్డం శంకర్‌గౌడ్, శ్రీహరి, సుధాకర్‌రెడ్డి, అశోక్‌రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం శ్రమించే కార్మికులను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాం:చిలుక

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త: నిరంతరం శ్రమించే హమాలీలను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాం వారికి రావాల్సిన ప్రయోజనాలను అందజేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో పనిచేసే హమాలీ లకు గుర్తింపు లైసెన్సులను శనివారం చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గం, అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో పనిచేసే దాదాపు 75 మంది హమాలీలకు గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో పని చేసే హమాలీలకు గుర్తింపు లైసెన్స్ లేవని మా పాలకవర్గం ఏర్పాటు తర్వాత బాటసింగారం, ఎన్టీఆర్ నగర్ మార్కెట్లో నిరంతరం శ్రమించే హమాలీలకు గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. లైసెన్సులతోపాటు వారికి ప్రమాద బీమా రెండు జతల దుస్తులు కూడా అందజేస్తామన్నారు.హమాలీలు రైతులతో, వ్యాపారులతో, వినియోగదారులతో క్రమశిక్షణతో మెలగాలని, వారికి రావాల్సిన ప్రయోజనాలను మార్కెట్ పరంగా అందజేస్తామని తెలిపారు. హమాలీలకు ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, వహీద్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్‌రెడ్డి, నవరాజ్, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, మెగావత్ గణేష్‌నాయక్, చెన్‌రెడ్డి రఘుపతి రెడ్డి, మేకం లక్ష్మి, దొమలపల్లి అంజయ్య, నరసింహ, ఇబ్రహీం, నాయకులు వీరయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఎంత పంచితే అంత పెరిగే తరగని ఆస్తి విద్య: హైకోర్టు జడ్జి శ్రీనివాసరావు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: ఎంత పంచితే అంత పెరిగే తరగని ఆస్తి విద్య అని హైకోర్టు జడ్జి జె.శ్రీనివాసరావు అన్నారు. రెండు దశాబ్దాలుగా బడంగ్‌పేట్‌లో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన లార్డ్స్ హైస్కూల్ 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. లార్డ్స్ గ్రూపు విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో రిథమ్ 2025 పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. నేరు చ్కున్న విద్య ఎన్నటికీ వృధా కాదనీ దానిని ఎన్ని తరాల వారికైనా అందించవచ్చని అన్నారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ జి.మహేంద్ర కుమార్‌రెడ్డి, నీటోఫర్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శాంతి, లయన్ ఎనగుల అనిల్‌కుమార్ యాదవ్, రేఖా కన్‌స్ట్రక్షన్ ఛైర్మన్ రామకృష్ణ, లార్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్‌కుమార్, బడంగ్‌పేట్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రైమరీ బ్లాక్ ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి శుభారంభం

భవిష్యత్‌తరాలకు బహుమతిగా కళాశాల భవన నిర్మాణం

కొత్తూర్, మార్చి 2, ప్రభాతవార్త :
ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి దాతల సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు, తొలిదశ భవన స్లాబ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాద్‌నగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మాణం చేపట్టారు. ఆదివారం స్లాబ్ నిర్మాణం కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈకార్యక్రమానికి కొత్తూర్ మున్సిపల్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, అందె మోహన్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....దాతల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం స్వచ్ఛందంగా నిర్మించి ప్రభుత్వానికి అప్పజెప్పే ప్రయత్నం ఓ మహా యజ్ఞంలా కొనసాగుతుందన్నారు. షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మొదటి అంతస్తు స్లాబ్ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజలసహకారం దాతలఔదార్యంతో ప్రభుత్వ జూనియర్



కళాశాల స్లాబ్ నిర్మాణ పూజలో పాల్గొన్న నాయకులు

కళాశాల భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కళాశాలఅభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి దాతకు శిరస్సు నమస్కరిస్తున్నామన్నారు.

రాజకీయాల్లో రాణించాలి

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 2 : యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. షాద్‌నగర్‌కు చెందిన పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఆయనను కలుసుకొని కేక్ కట్ చేసి, శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ మాట్లాడుతూ శివచరణ్ రెడ్డి రాజకీయాల్లో మరింత రాణించాలని, మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అందె శ్రీకాంత్, మాజీ ప్రధాన కార్యదర్శి వంశీ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సాయి వంశీ, మండల అధ్యక్షుడు రమేష్, అమర్‌నాథ్ రెడ్డి, కుమార్, డానియల్, లడ్డు, శ్రీకాంత్, సచిన్ తదితరులు ఉన్నారు.

ఎస్ఐను సన్మానించిన కుల సంఘాల నాయకులు

బషీరాబాద్,మార్చి02,ప్రభాతవార్త: బషీరాబాద్ మండలం మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు అంబాదాస్,కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కర్నే వెంకట్.బషీరాబాద్ ఎస్ఐ శంకర్‌ను శనివారం మర్యాదపూర్యకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.మండలంలో జరుగుతున్న పలు అక్రమాలపై ఉక్కుపాదాం మోపాలని కోరినట్లు వారు పేర్కొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

బషీరాబాద్,మార్చి02,ప్రభాతవార్త: మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా అధికారప్రతినిధి గజ్జల ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు భీమప్ప మాదిగ,అంజిలాప్ప మాదిగ,బాలకృష్ణ మాదిగ ,శ్రీశైలం, నర్సిములు తదితరులు ఉన్నారు.

తండాకు బిటిరోడ్డు మంజూరు చేయండి ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య (నందిగామ మార్చి 2 ప్రభాతవార్త)నందిగామ మండలం చేగూరు సమీపంలో ఉన్న వినాయక ఫంక్షన్ హాల్ నుండి తాండవరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండోనిగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, తార్యా నాయక్, కూతురు పాండు, రెడ్యానాయక్, రాము నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, సూర్య నాయక్, రమేష్ నాయక్, డాక్య నాయక్, నరేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ 01: తాండవరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పసుల బుచ్చయ్య, గిరిజనులు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త :
11కేవీ బీవీఆర్ఐటీ ఫీడర్‌లో నేడు (సోమవారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సత్యం వ్యాలీ, సత్యం హైట్స్, బీవీఆర్ఐఐ కాలేజ్, పూజిత లేఅవుట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయ ఏర్పడుతుందని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

ఆలీప్ సబ్ స్టేషన్ పరిధిలో..

33/11కేవీ ఆలీప్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 11కేవీ డాక్టర్ కాలనీ ఓహెచ్ ఫీడర్, 11కేవీ మధురానగర్ ఫీడర్, 11కేవీ ఆర్‌జీకె ఫీడర్‌లలోని శిల్పా లేఅవుట్, డాలర్ హోమ్స్, కెనరా బ్యాంక్ ఏరియా, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, అంబా భవానీ హోటల్, పొలిమెరాస్, సురక్ష హాస్పిటల్, వాసవి లేఅవుట్, సాయిలక్ష్మీ లేఅవుట్, న్యూ విజేత సూపర్ మార్కెట్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ప్రగతినగర్ ఏఈ ఏ.జ్ఞానేశ్వర్ ఓ ప్రకటనలో కోరారు.

అంకితభావంతో పనిచేసేన వారికి గుర్తింపు : అడిషనల్ డిసిపి

ఉప్పల్, మార్చి 2 ప్రభాతవార్త : విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినవారికి ప్రజలలో గుర్తింపు ఉంటుందని మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ శ్రీరస్తు పంక్షన్‌హాల్ లో ఉప్పల్ ఎస్ఐగా పనిచేసిన ఎడ్ల నరేందర్ పదవీ విరమణ సందర్భంగా పలువురు ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎసిపి ఎ.చక్రపాణి, సిఐ ఎన్. ఎలక్షన్‌రెడ్డి, డిఐ రామలింగారెడ్డి, ఇంటలిజెన్స్ సిఐ రవికుమార్, ఎస్‌బి సిఐ రవి, ఎస్ఐలు చిరంజీవి, కోటేశ్వర్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి మాట్లాడుతూ 36 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో పనిచేసి తగు గుర్తింపు తీసుకుని రావడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యుల సహకారంతోనే పూర్తి స్థాయిలో పనిచేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల నరేందర్ దంపతులను పలువురు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సబ్ డివిజన్‌కు చెందిన పలువురు పోలీస్ ఉద్యోగులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నృత్య ప్రదర్శనతో అలరిస్తున్న చిన్నారులు

షాద్‌నగర్ రూరల్, మార్చి2 ప్రభాతవార్త : షాద్ నగర్ పట్టణ పరిధిలోని మాగ్నెట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హాజీపల్లి రోడు లోని గౌరీ గార్డెన్ లో నిర్వహించినా ఈకార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈసందర్భంగా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో చూపారులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారివి ద్యార్థినివిద్యార్థులకుగ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కారిక్యులం డైరెక్టర్ వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ ఆనంద్,వైస్‌ప్రిన్సిపాల్ ఆసిఫ్, ఉపాధ్యాయ బృందం సాహిదా, రేష్మ, మోనిక,మంజుల,విక్రమ్, మల్లేష్ పాల్గొన్నారు.

కుక్కల దాడిపై మున్సిపల్ శాఖ స్పందించాలి

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

షాద్‌నగర్,ప్రభాతవార్త,మార్చి 2 : షాద్‌నగర్ మున్సిపాలిటీలో మనుషులపై కుక్కల దాడి రోజురోజుకు విపరీతమవుతుందని, దీనిపై మున్సిపల్ శాఖ స్పందించిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్ కూతురుపై ఇటీవల కుక్కలు దాడి చేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కలకు సంబంధించి కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చేపడతామని గతంలో మున్సిపల్ శాఖ ప్రకటించి, ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. కుక్కల దాడులు మితిమీరకముందే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిలు తనకు అండగా ఉండి ధైర్యం చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం

కడ్తాల్, మార్చి 2, ప్రభాతవార్త : కడ్తాల్ మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తానున్నాననే భరోసానిస్తుంది. పేదింటి వివాహాలకు సొంతం మేనమామలు తోడుంటారో లేదో తెలియదు కానీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ మాత్రం మేనమామ లోటును భర్తీ చేస్తున్నారు. మండలంలో పెదింటి ఆడబిడ్డల వివాహం అయితే 21000 రూపాయల నగదు తో పాటు ఒక పట్టు చీరను మేనమామ కట్నం కింద కానుకగా ఇస్తున్నారు. ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన దేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి హాజరై 21000 నగదు తో పాటు పట్టుచీరను అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయకులు యాదయ్య వెంకటేష్ పాండు రాజు జగన్ జంగయ్య నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పోరాట స్ఫూర్తి, పటిమ ఆదర్శణీయం

ఘట్‌కేసర్, మార్చి2,ప్రభాతవార్త:95సంవత్సరాల క్రితం బిఆర్.అంబేద్కర్ చేసిన కాలరాం ఉద్యమ పోరాటంతోనే బడుగు, బలహీనవర్గాలకు దేవాలయంలోకి వెళ్లే హక్కు లభించిందని మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడాని 203వ వారం నిత్యపూలమాళ కార్యక్రమంనిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వ యకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొమ్మక్ అజయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, పదవులు, ఓటుహక్కులు వచ్చాయని ఆయన పేర్కొ న్నారు. ఓటు హక్కుపై ప్రజలలో ఇంకా చైతన్యం రావాల్సిన అవసర ముందని ద్వారా రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఎంతో కష్టపడి సమాజంలో సమానత్వం కోసం పోరాటం చేశారని ఆయన చేసిన ఉద్యమాలు, పోరాటాలు అందరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అరుణ్‌కుమార్ అందరి చేత భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేయించి పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్య దర్శి ఇరిటం శ్రీనివాస్,

రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న అజయ్, అరుణ్‌కుమార్

నాయకులు తోటకూరరాహుల్‌యాదవ్,బొక్కసంజీవరెడ్డి, వినోద్‌కుమార్, మీసాలరాజేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, అరవింద్, మణి కాంత్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, సుధాకర్, నారాయణ,ఆనంద్, వెంకటే శ్వరరావు, కేశవులు,గంగారాం, అంజనేయులు,గణేశ్‌గౌడ్, సాయికుమార్, విష్ణు, ప్రవీణ్, యాకేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అపనహస్తం

సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న భీంభరత్

నవాబుపేట,మార్చి 2,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు అపన్న హస్తంగా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పమెన భీంభరత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అత్యవసర పరిస్థితుల్లో ఆనారోగ్యానికి గురై తహతుకు మించిన భారాన్ని మోస్తారని దీంతో వారు కొంత ఆర్థిక ఇబ్బందులకు లోనవుతారని వారికి సహాయ నిధి కొంత ఊరటనిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నిదులు మంజూరవుతున్నాయని చెప్పారు. వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీబిబ్లాక్ అధ్యక్షుడు మదుసూధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడుమేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కొండల్‌యాదవ్, యూత్‌కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు తలారి శేఖర్, యువజన నాయకుడు భుజగం, సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, శివప్రసాద్, ప్రసాద్, సాయికుమార్, సంగారెడ్డి, రఘు, వడ్డె రాములు, మహేందర్‌రెడ్డి, మహిళా నాయకులు దివిటి ప్రభావతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి విరాళం

ఎమ్మెల్యేకు విరాళాన్ని అందజేస్తున్న జెట్ట మహేందర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 2 : షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి తనవంతు సహకారంగా మోత్కూలగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్ రూ.40 వేల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఒక కార్యకర్తగా తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల కోసం అత్యాధునిక భవనాన్ని నిర్మించి ఇస్తున్నందుకు ఎమ్మెల్యే శంకర్‌కు పార్టీ కార